# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి



## ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి



**ప్రజాపక్షం/ మంచిర్యాల ప్రతినిధి :**ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులపై సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాసరావులతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి త్వరిగతిన పరిష్కరించే దిశగా అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### ఈ నెల 21 నుండి 24 వరకు
## గ్రామ సభలను షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలి

**అర్హులైన లబ్దిదారులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేయడమే లక్ష్యం..**

**జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్..**





**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్:**రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చే యనున్న సంక్షేమ పథకాలను అర్హులకు అందేలా గ్రామ సభలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అభిలాష్ అభినవ్ అధికారులను ఆదేశించారు.సోమవారం సాయంత్రం కలెక్టరేట్ లోని తన చా ంబర్ లో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్,కిషోర్ కుమార్ లతో కలిసి సంబంధిత అధికారులతో ఆమె నూతన పథకాల లబ్ధిదారుల గుర్తింపు కు రేపటి నుండి ఈ నెల 24 వరకు గ్రామ సభల నిర్వహణపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడు తూ,ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ నెల 26 నుండి అమలు చేయనున్న రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,కొత్త రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇళ్ల వంటి కీలకమైన సంక్షేమ పథకాల అమలుకు రేపటి నుండి ఈ నెల 24 వరకు నిర్వహించే గ్రామ సభలను షెడ్యుల్ వారీగా ఖచ్చితంగా సమయపాలన పాటిస్తూ నిర్వహించాలని సూచించారు.నిర్లక్ష్యాని తావు లేకుండా అధికారులందరూ అత్యంత జాగ్రత్తగా ఈ ప్రక్రియను సజావుగా నిర్వహించాలని పేర్కొన్నారు.ప్రతి ప్రత్యేక అధికారి తమకు కేటాయించిన గ్రామ పంచాయతీలో గ్రామ సభ నిర్వహించాలని అలసత్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాల నోటీసు బోర్డులో అర్హుల జాబితాను ప్రచురించాలని,గ్రామ సభల్లో వచ్చే అర్జీలను స్వీకరించాలని సూచించారు.గ్రామ సభలకు విస్తృత ప్రచారం కల్పించాలని,ప్రభుత్వ నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని ఆదేశించారు.రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,కొత్త రేషన్ కార్డులు,ఇందిరమ్మ,ఇళ్ల పథకాలలో లబ్దిదారుల జాబితాను గ్రామ సభల్లో చదివి వినిపించాలని,అభ్యంతరాలుంటే దరఖాస్తులు స్వీకరించాలన్నారు.గ్రామ,వార్డు సభలు,సంక్షేమ పథకాల రోజు వారీ ప్రక్రియను మండల ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి,బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.ఈ సమావేశంలో జెడ్పిసిఇఒ గోవింద్,డిఆర్డిఒ విజయ లక్ష్మి,జిల్లా వ్యవసాయ అధికారి అంజిప్రసాద్,డిపిఒశ్రీనివాస్,డిఎస్ఒకిరణ్ కుమార్,అధికారులు,సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.



### ఒకే రోజు.. ఒకే బస్సు.. ఒకే దూరం..!
## వేర్వేరు ఛార్జీ వసూళ్లు-ఆర్టీసీ నిర్వాకం!!

**ప్రజాపక్షం/గోదావరిఖని :** పెద్దపల్లి జిల్లా గోదావరిఖని నుంచి సికింద్రాబాద్ జూబ్లీ బస్ స్టేషన్(జెబీఎస్) వరకు రెగ్యులర్గా ఆర్టిసి సూపర్ లగ్జరీ బస్సు టికెట్ ధర రూ.440 ఉంటుంది. గోదావరిఖని ఆర్టిసిడిపో వారు ఈనెల 19న ప్రయాణికుల నుంచి మాత్రం ఈ టికెట్ ధరను రూ.620లు వసూలు చేశారు. ఒక్కొ ప్రయాణికుడి నుంచి అదనంగా రూ.180 వసూలు చేశారు. అయితే, ఇదేరోజున సికింద్రాబాద్ జూబ్లీ బస్‌స్టేషన్(జెబీఎస్) నుంచి గోదావరిఖని వరకు ప్రయాణించిన వారి నుంచి మంచిర్యాల డిపో వారు ఒక్కొక్కరి నుంచి రూ.440 టికెట్ ధరను వసూలు చేశారు. ఓవైపు టికెట్ ధరలను పెంచడంలేదంటూ చెబుతూ ప్రయాణికుల అవసరాలను, వారి అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకొని తాము అనుకున్న సమయంలో టికెట్ ధరలు పెంచుతూ వారి జేబులను గుల్ల చేస్తున్న ఆర్టీసీ అధికారుల నిర్వాకం, దోపిడీపై బస్సు ప్రయాణికులు, ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.




## గణతంత్ర దినోత్సవ వేడుకలకు విస్తృత ఏర్పాట్లు

**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :**గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని పకడ్బంధీ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం కాన్ఫరెన్స్ హాల్‌లో సోమవారం అన్ని శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించి పోలీస్ పరేడ్ మైదానంలో జరిగే రిపబ్లిక్ డే వేడుక సందర్భంగా చేపట్టాల్సిన కార్యక్రమాలపై ఆయా శాఖల వారిగా అధికారులకు దిశానిర్ధేశం చేశారు. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా అట్టహాసంగా వేడుకలు జరిగేలా ఆయా శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికల్లో సమర్థవంతంగా విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి ప్రాధాన్యతనిస్తూ 22లోగా పేర్లను ప్రతిపాదనల రూపంలో సిఫారసు చేయాలని అధికారులకు సూచించారు. గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడకుండా చర్యలు తీసుకోవాలని ట్రాన్స్‌కో అధికారులకు ఆదేశించారు. దేశభక్తిని చాటేలా విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్‌కుమార్, ట్రేనీ కలెక్టర్ సంకేత్‌కుమార్, అదనపుడిసిపి బస్వారెడ్డి, డిఆర్డిఒ సాయగౌడ్,ఆర్‌డిఒరాజేంద్రకుమార్, ఎఓ ప్రశాంత్ పాల్గొన్నారు.




### అర్హులందరికీ సంక్షేమ పథకాలు
## ఎవరూ ఆందోళన చెందొద్దు..

**జిల్లా కలెక్టర్ అభిలాషఅభినవ్..**



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్:**అర్హులైన ప్రజలందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించేందుకే ప్రత్యేకంగా అధికారులు గ్రామసభలు రేపటి నుండి నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న ఇందిరమ్మ ఇండ్లు,నూతన ఆహార భద్రత కార్డులు(రేషన్ కార్డులు),రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల లబ్ధిదారుల ఎంపిక కోసం రేపటి నుంచి ఈ నెల 24వ తేదీ వరకు గ్రామ,వార్డు సభలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించేలా గ్రామ సభల నిర్వహణకు ప్రత్యేకాధికారులను నియమించి అన్ని ఏర్పాట్లను పూర్తిచేశామన్నారు.ఇందిరమ్మ ఇళ్ల పథకంతో భాగంగా మొదటి విడతగా ప్రతీ నియోజకవర్గానికి 3500 ఇండ్లను మంజూరు చేయనున్నట్లు తెలిపారు.ప్రభుత్వం అభివృద్ధి,సంక్షేమ పథకాల అమలు నిరంతర ప్రక్రియ అని తెలిపారు.పథకాల అమలు పై ప్రజలకు ఎటువంటి సందేహాలు ఉన్న గ్రామ సభల్లో అధికారులు నివృత్తి చేస్తారని తెలిపారు.గ్రామ,వార్డు సభలలో వివిధ పథకాలకు దరఖాస్తులను స్వీకరించడంతో పాటు ప్రజల నుంచి సలహాలు,సూచనలు తీసుకుంటామన్నారు.లబ్ధిదారుల ఎంపి క పారదర్శకంగా ఉంటుందని,అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలను అందిచేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు .

# ఎమ్మెల్యే సత్యం చిత్రపటానికి పాలాభిషేకం



**ప్రజాపక్షం/గంగాధర:**ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి గంగాధర మండలం నారాయణపూర్ రిజర్వాయర్‌కు గోదావర్ జలాలను విడుదల చేయడంతో మండల కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సంధర్బంగా నాయకులు మాట్లాడుతూ చొప్పదండి నియోజకవర్గం లోని రైతుల సంక్షేమమే లక్ష్యంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. రైతులు సాగు చేసిన యాసంగి పంటలు ఎండిపోకుండా చివరి మడి వరకు సాగునీరు అందజేస్తున్న ఘనత ఎమ్మెల్యే మేడి పల్లి సత్యంకు దక్కుతుందన్నారు. గంగాధర గడ్డపై గోదారమ్మ పరవళ్లు తొక్కించి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అపర భగీరథుడిగా మారాడని కొనియాడారు. గత కెసిఆర్ ప్రభుత్వం హయాంలో పదేళ్లలో ఒక్కసారి సైతం జనవరి మాసంలో నీటిని విడుదల చేయలేదని గుర్తు చేశారు. పంటలు ఎండిపోతున్నాయని సాగు నీరు విడుదల చేయించాలని కోరితే రాళ్ల వాన పడి పంటలు ఎండిపోయాయని అనుకోవాలని రైతులను అవమానపరిచిన చరిత్ర బిఆర్ఎస్ పార్టీ నాయకులద న్నారు. నారాయణపూర్ రిజర్వాయర్‌కు నీటిని విడు దల చేయించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు కృతజ్ఞ తలు తెలియజేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ జాగిరపు రజిత శ్రీనివాస్‌రెడ్డి, వైస్ చైర్మన్ తోట కరుణాకర్, మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్, రోమాల రమేష్, దోర్నాల శ్రీనివాస్ రెడ్డి, బూరుగు వెంకన్న, వొడ్నాల యగ్నేష్, రాచమల్ల భాస్కర్, గంగాధర సుదర్శన్, నాగేందర్, పడాల రాజయ్య, తాళ్ల శ్రీనివాస్, నగేష్, గుజ్జుల బాపు రెడ్డి, నర్సాగౌడ్, అట్ల రాజి రెడ్డి, బత్తిని సత్తయ్య, మోహన్ రెడ్డి, జారతి సత్తయ్య, రాజేశం, మ్యాక వినోద్, ఆదిపెల్లి శ్రీనివాస్, కరీం. సంపత్, కుమారస్వామి, ముచ్చె శంకర్, పల్నాటి శంకర్, మధు, కర్ణాకర్, రైతులు పాల్గొన్నారు.

## హరిచరణ్ జూనియర్ కళాశాల తనిఖీ

**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :**జిల్లా కేంద్రంలోని హరిచరణ్ జూనియర్ కళాశాలను జిల్లా ఇంటర్ విద్యాధికారి తిరుమలపూడి రవికుమార్ సోమవారం ఉదయం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కళాశాలలో విద్యార్థులకు విద్యాబోధనతో పాటు పరిసరాలను పర్య వేక్షించారు. అధ్యాపకుల విద్యాబోధనను తరగతి గదులలో స్వయంగా తనిఖీ చేసి విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థులు మంచి ఫలితాలను సాధించాలని అందుకు అధ్యాపకులు చొరవ చూపాలని ఆదేశించారు. ఇంటర్ ప్రయోగ పరీక్షలకు విద్యార్థు లను సిద్ధం చేయటంతో పాటు వార్షిక పరీక్షలకు ప్రత్యేక తరగ తులు నిర్వహించాలన్నారు. కళాశాలలో సైన్స్ ప్రయోగశాలలు నిర్వహణపై సమీక్షించారు. పరీక్షల ఫీజు చెల్లించిన విద్యార్థుల రెండవ లాంగ్వేజ్, మీఇయం, సంతకం, ఫొటోల సవరణ కోసం మరో అవకాశం సద్వినియోగం చేసుకోవలన్నారు. కళాశాలలో విద్యార్థులకు డ్రగ్స్, మత్తు పదార్థాల పట్ల అవగాహన కల్పించాల న్నారు. సమావేశంలో ప్రిన్సిపాల్, అధ్యాపకులు సిబ్బంది పాల్గొ న్నారు.

## ఈనెల 21 నుండి 23 వరకు గ్రామ సభల నిర్వహణ

**ప్రజాపక్షం/పెంచికల్ పేట్ :**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టా త్మకంగా అమలు చేయబోతున్నా రైతు భరోసా, రైతు అత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డుల పథకాల లబ్ధిదా రుల ఎంపికలో భాగంగా మండలంలోని అన్ని గ్రామ పంచాయితీ లలో ఈ నెల 21 నుండి 23వ తేదీ వరకు గ్రామ సభలు నిర్వహిం చడం జరుగుతుందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఆల్బర్ట్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లిస్ట్ లో పేర్లు లేని వారు గ్రామసభలో అప్లికేషన్ ఇవ్వా లని, అలాగే గ్రామ పంచాయితీలలో గల ప్రజలు గ్రామ సభల్లో అధిక సంఖ్య లో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## ప్రొఫెషనల్‌ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ల కార్యవర్గం ఎన్నిక..



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :**నిర్మల్ జిల్లా కేంద్రంలోని ప్రొఫె షనల్ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ల సంఘం ఎన్నికలు ఆది వారం సాయంత్రం నిర్వహించడం జరిగింది.ఎన్నికల్లో కా ర్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.అధ్యక్షుని గా కుమ్మరి శేఖర్,ప్రధాన కార్యదర్శిగా దొంతుల గంగాధర్ ,గౌరవాధ్యక్షులుగా ఒడ్నం రమేష్,ఉపాధ్యక్షునిగా కా సారం నరేందర్ సహాయ కార్యదర్శిగా ఠాగూర్ సం తోష్,సహాయ కోశాధికారిగా తౌటు హరిన్,సలహా సభ్యులు గా పోహార్ రఘునాథ్,ఆమెడ శ్రీనివాస్,చింతపండు సుధా కర్,ఉత్తూరు సంతోష్,లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు మాట్లా డుతూ నిర్మల్ ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ ను సభ్యుల సహాయ సహకారాలతో మరింత అభివృద్ధి లోకి తీసుకువ స్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంఘం అధ్య క్షులు ప్రవీణ్ ప్రధాన కార్యదర్శి కృష్ణ కోశాధికారి రమేష్,నిర్మల్ ఫోటో,వీడియో గ్రాఫర్లు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో (ఏకగ్రీవంగా) నూతనంగా ఎన్నుకోబ డిన.అధ్యక్షుడు...కుమ్మరి శేఖర్,ప్రధాన కార్యదర్శిగా ధనా లకోట కృష్ణ వర్మ,కోశాధికారిగా దొంతుల గంగాధర్,గౌర వాధ్యక్షులుగా.ఓడ్నం రమేష్,ఉపాధ్యక్షుడుగా కసరం నరేం దర్,జెంట్స్ సెక్రెటరీ ఠాగూర్ సంతోష్,జెంట్ క్యాషియర్ తౌటు హరిన్ ముఖ్య సలహా సభ్యులుగా..ఫోహార్ రఘు నాథ్,ఆమెడ శ్రీనివాస్,చింతపండు సుధాకర్,ఉత్తూర్ సంతోష్,సంఘు సభ్యులందరూ పాల్గొన్నారు.



## బాధిత కుటుంబానికి మాజీ మంత్రి పరామర్శ

**ప్రజాపక్షం/సారంగాపూర్ :**నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండలంలో చించో లి(బి),గ్రామానికి చెందిన భాస్కర్ రెడ్డి అన సూయ దంపతులు ఇటీవల మృతి చెందారు.ఈ విషయం తెలుసుకున్నమాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి సోమవారం వారి నివాసానికి వెళ్లి బాధిత కుటుంబాన్ని పరా మర్శించారు.కుటుంబ సభ్యులను ఓదార్చి, వారి బాధను పంచుకున్నారు.ఈ సందర్భం గా,పలువురు ప్రముఖులు మాజీ మంత్రితో కలిసి బాధిత కుటుంబానికి ప్రగాఢ సాను భూతి తెలియజేశారు.పాల్గొన్న వారిలో జడ్పీ టీసీ ఫోరం మాజీ అధ్యక్షుడు పత్తి రాజేశ్వర్ రెడ్డి,జిల్లా రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షుడు నల్ల వెంకటరామ్ రెడ్డి,అడెల్లి టెంపుల్ మాజీ చైర్మన్ ఐఐటి చందు,పిఎసి ఎస్ చైర్మన్ రమణారెడ్డి,వైస్ చైర్మన్ లక్ష్మీ నా రాయణ,మార్కెట్ కమిటీ డైరెక్టర్ హమ్మద్ ముక్తేర్,యూత్ కాంగ్రెస్ మండల అధ్య క్షుడు షేక్ శేఫిక్ తదితరులు ఉన్నారు.

## ఉచిత పశు వైద్య శిబిరం



**ప్రజాపక్షం/గొల్లపల్లి :** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం లోని అగ్గిమల్ల ,ఇస్రాజ్ పల్లి గ్రామాలలో జిల్లా పశుసం వర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరాన్ని నిర్వహించారు.పశు వైద్యాధికారులు డాక్టర్ తిరు పతి గౌడ్ ,డాక్టర్ రవీందర్ లు ప్రారంభించారు. ఈ సంద ర్భంగా మండల పశు వైద్యాధికారి డాక్టర్ రవీందర్ మాట్లా డుతూ పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని పశు సంపదను పెంపొందించుకునేందుకు పశువుల ఆరోగ్య పరిరక్షణ ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు ఉచితంగా గ్రామాల్లో ప్రభుత్వం ద్వారా నిర్వహించే శిబిరాలను పాడి రైతులు అందరూ వినియోగించుకోవాలని కోరారు . తదు పరి పాడి పశువులకు చూడి పరీక్షలు నిర్వహించి ,గర్భ కోశ వ్యాధులు ఉన్న పశువులకు చికిత్సలు నిర్వహించారు .ఎదలో ఉన్న పశువులకు కృత్రిమ గర్భాదారణ నిర్వహిం చారు .దూడలకు నట్టల మందులు ,పాడి పశువులకు మినిరల్ మిక్చర్ ప్యాకెట్లు అందజేశారు .వైద్యశిబిరంలో అగ్గిమల్ల లో 60 కి పైగా గర్భకోశ వ్యాధి చికిత్సలు ,30 పశువులకు చూడి పరీక్షలు 20 కి పైగా దూడలలో నట్టల నివారణ మందులు అందజేశారు.ఇస్రాజ్ పల్లి లో 70 పశు వులకి గర్భకోశ వ్యాధి చికిత్సలు ,12 కి పైగ దూడలలో న ట్టల నివారణ మందులు వేయడం జరిగింది .అనంతరం ప శు వైద్య శిబిరాల పోస్టర్ను ఆవిష్కరించారు .పాడి రైతుల కు పాడి పశువుల యాజమాన్య పద్ధతులు ,దూడల పోషణ ,కృత్రిమ దర్భాధారణ ప్రాముఖ్యత ,సెక్స్ సార్టెడ్ సెమెన్ (కచ్చితంగా ఆడదుడ పుట్టే విధంగా అభివృద్ధి పరచిన వీర్య నాలికలు)తదితర అంశాలపై రైతులకు వివరించారు .ఈ కార్యక్రమంలో పశు వైద్యాధికారులు డాక్టర్ తిరుపతి గౌడ్ ,డాక్టర్ రవీందర్ ,గోపాలమిత్ర సూపర్వైజర్ షాదుల్లా ,శ్రీకాంత్ ,రవీందర్ ,నరహరి తదితరులు పాల్గొన్నారు.

## పథకాల అమలులో అర్హులను గుర్తించాలి..



**ప్రజాపక్షం/కుంటాల:**ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నాల్గు గ్యారెంటీల అమలు లో అర్హులైన వారిని గుర్తించాలని జిల్లా పంచా యతీ అధికారి శ్రీనివాస్ అన్నారు.సోమవారం కుంటాల స్థానిక రైతు వేదిక లో వివిధ శాఖల అధికారులతో సమీక్షించారు.ఇంది రమ్మ ఆత్మీయ భరోసా,రైతు భరోసా,ఇందిరమ్మ ఇండ్లు,రేషన్ కార్డుల మంజూరు పై గ్రామ సభలు నిర్వహించి దరఖాస్తులు స్వీక రించి అర్హులైన పేదలకు లబ్ధి చేకూర్చాలని సూచించారు.ప్రభుత్వం సూచించిన పార్మేట్లో పూర్తి వివరాలు నమోదు చేయాలన్నారు.రేషన్ కార్డులో ఆదనపు పేర్ల నమోదు,కుటుంబాల విభజన,నూతన కార్డుల దరఖాస్తు కు అనుసరించాల్సిన విధి విధానాలను వివరిం చారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఎజాజ్ అమ్మద్ ఖాన్,ఎంపిడిఒలింబాద్రి,ఎంపిఒరహీం,ఎపిఒగట్టుపల్లి నవీన్,వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మట్టె రవీందర్‌కు 'సావిత్రిబాయిపూలే' జాతీయ ఐకాన్ అవార్డు

**ప్రజాపక్షం/మంచిర్యాల :**మంచిర్యాల జిల్లా మందమ ర్రికి చెందిన మట్టె రవీందర్ కు సావిత్రిబాయి జ్యోతి రావు పూలే జాతీయ ఐకాన్ అవార్డు లభించింది. ఆయన రాసిన ధీశాలి సావిత్రిబాయి అనే కవిత ఈ పురస్కారానికి ఎంపికైంది. అభిలాష హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ రవీంద్రభారతి మెయిన్ హాలులో సోమవారం ఏర్పాటు చేసిన కార్యక్ర మంలో సావిత్రిబాయి పూలే జాతీయ ఐకాన్ అవార్డు ప్రదానోత్సవం చేశారు. అభిలాష హెల్పింగ్ హ్యాండ్స్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు డాక్టర్ సరోజ నమ్మ అధ్యక్షతన జరిగిన సన్మాన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే 194వ జయంతి, అభిలాష హెల్పింగ్ హాండ్స్ ఐదవ వార్షికోత్సవ సందర్భంగా జాతీయ స్థాయి ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం అభినందనీయమని చెప్పారు. తమ సొంత వాళ్లకు ఏం చేసామనేది కాకుండా సామాజిక సేవా దృక్పథం కలిగి ఉండడం ఎంతో హర్షణీయమని శ్రీనివాస్ గౌడ్ కొని యాడారు. కవులు, కళాకారులు, రచయితలను గుర్తించి సన్మానించడం అనేది కేవలం స్వచ్ఛంద సంస్థ లకే సాధ్యమవుతుందని ఆయన అన్నారు. ఆర్గనైజేషన్ వ్యవస్థాపకరాలు సరోజనమ్మ మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల్లోని సామాజిక సేవ దృక్పథం కలిగిన వారితో పాటు రచయితలు, కవులు, కళాకారులను ఘనంగా సత్కరిస్తున్నామని చెప్పారు. తెలంగాణ వ్యాప్తంగా వందలాది మంది అనాథలను సంస్థ ఆధ్వర్యంలో పోషి స్తున్నట్లు ఆమె వివరించారు. ఈకార్యక్రమంలో ముఖ్య అతిథులుగా సీనియర్ సినీ హీరోయిన్ జ్యోతి స్వరూప్, సీనియర్ జర్నలిస్ట్ గుర్రపు విజయ్ కుమార్, సామాజిక సేవకులు డాక్టర్ అరికెపూడి రఘు, జి.రవి ప్రకాష్, అభిలాష హెల్పింగ్ హ్యాండ్స్ ఆర్గనైజేషన్ సభ్యులు షరీఫ్, యాంకర్ రజిని లిజ్జు, ఉద్యమకారులు, కళాకా రులు, సాహితీవేత్తలు, అవార్డు గ్రహీతలు పాల్గొన్నారు. కార్యక్రమానికి ముందు సావిత్రిబాయి పూలే చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

## డైరీని ఆవిష్కరించిన ఎంఇఒ

**ప్రజాపక్షం/మోర్తాడ్:**నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండల కేం ద్రంలో తెలంగాణ స్టేట్ గెజిటెడ్ హెడ్మాస్టర్స్ అసోసియేషన్ రూ పొందించిన డైరీని ఎంఆర్‌సి ని సోమవారం మోర్తాడ్ మండల విద్యాశాఖాధికారి దొర్ల సమ్మిరెడ్డి ఆవిష్కరించారు. అనంతరం ఎంఇఒ మాట్లాడుతూ.. జెడ్‌పిహెచ్‌ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు పా ఠశాల నిర్వహణలో ప్రధాన భూమిక వహిస్తారని పేర్కొన్నారు. టి ఎస్ జిహెచ్‌ఎంఎ రూపొందించిన డైరీ బాగుందన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుల విధి నిర్వహణలో ఇది ఉపయోగడపడుతుం దన్నారు. డైరీలో అనేక విషయాలు పొందుపరిచారన్నారు. ఈ కా ర్యక్రమంలో ఏ.ప్రభాకర్ జిహెచ్‌ఎం జెడ్‌పిహెచ్‌ఎస్ మోర్తాడ్, స ర్దార్ మోహినుద్దీన్ జిహెచ్‌ఎం ప్రభుత్వ హెచ్‌ఎస్ మోర్తాడ్, పి.వేణుగోపాల్ రావు జిహెచ్‌ఎం పాలెం, ఏ.రఘునందన్ చారి జిహెచ్‌ఎం జెడ్‌పిహెచ్‌ఎస్ ధర్మోరా, వెంకటయ్య జిహెచ్‌ఎం శెట్పల్లి పాల్గొన్నా రు.

# ఆలయ నిర్మాణానికి రూ.10వేల విరాళం

ప్రజాపక్షం/ కాసిపేట:మంచిర్యాల జిల్లా కాసిపేట మండల కేంద్రంలోని ముత్యం పల్లి గ్రామంలోని హనుమాన్ ఆలయ నిర్మాణం కోసం బెల్లంపల్లి ఎంఎల్ఏ గడ్డం వినోద్ ఆదేశాలతో రాష్ట్ర యూత్ కాంగ్రెస్ సెక్రటరీ రత్నం ప్రదీప్ సోమవారం ఆలయ కమిటీకి రూ 10 వేలు అందించారు. ఆలయ నిర్మాణం కోసం సహకరించిన ప్రదీప్‌ను ఆలయ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రత్నం ప్రదీప్‌తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులురమేష్ పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ డ్రైవింగ్ చేయాలి

శ్రీరాంపూర్ ఎస్ఐ మేకలసంతోష్

ప్రజాపక్షం / శ్రీరాంపూర్ :రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ప్రతి ఒక్కరు బాధ్యతతో ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ డ్రైవింగ్ చేయాలని శ్రీరాంపూర్ ఎస్ఐ మేకల సంతోష్ అన్నారు. సోమవారం ఏరియాలోని ఐటిఐ కాలేజీలో రోడ్డు భద్రతా వారోత్సవాలలో భాగంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన ప్రసంగించారు. ఈనెల జనవరి 1వ తేదీ నుండి 31 వరకు రోడ్డు భద్రత మాస ఉత్సవాల అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించిందని పేర్కొన్నారు. ట్రాఫిక్ నియమ నిబంధనలను పాటిస్తూ డ్రైవింగ్ చేస్తే, రోడ్డు ప్రమాదాల శాతం తగ్గుతుందని విద్యార్థులకు అవగాహన కల్పించారు. హెల్మెట్, సీట్ బెల్ట్, ధరించకపోవడం, మద్యం త్రాగుతూ వాహనాలు నడపడం వల్ల జరిగే ప్రమాదాలను గురించి వివరించారు. ప్రతి ఒక్కరు బాధ్యతతో డ్రైవింగ్ లైసెన్స్ కలిగి, వాహనాలను నడుపుతూ ప్రమాదాల నివారణలో భాగస్వామ్యం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుల బృందం, విద్యార్థులు ,పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సమాచార హక్కు కార్యనిర్వాహక సభ్యుడిగా శ్రీ పెల్లి సుభాష్




ప్రజాపక్షం/నిర్మల్‌టౌన్ :సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ(భారత్) తెలంగాణ రాష్ట్ర కార్యనిర్వాహక సభ్యుడిగా శ్రీపెల్లి సుభాష్ ను నియమించినట్లు తెలంగాణ రాష్ట్ర ఆక్టివిటీ అధ్యక్షుడు సయ్యద్ హైదర్ పేర్కొన్నారు.ఈ మేరకు సోమవారం కార్యాలయంలో నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా సయ్యద్ హైదర్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టంపై రాష్ట్ర వ్యాప్తంగా,జిల్లాలోనూ విస్తృతమైన అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి ప్రజలను చైతన్యవంతం చేయాలని సూచించారు.గ్రామస్థాయి,మండల,డివిజన్,జిల్లా కమిటీలను పటిష్ఠ పరచడం జరుగుతుందన్నారు.కమిటీల నియామకం అనంతరం విద్యాసంస్థలలో సదస్సులను ఏర్పాటు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.

# కస్టమ్ మిల్లింగ్ రైస్‌ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలి

జిల్లా అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్

ప్రజాపక్షం/నిర్మల్ రూరల్:కస్టమ్ మిల్లింగ్ రైస్(సీఎంఆర్)ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) కిషోర్ కుమార్ రైస్ మిల్లర్లను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సీఎంఆర్ సరఫరా పై సంబంధిత అధికారులు,రైస్ మిల్లర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ,ప్రతీ ఒక్క మిల్లరు సిఎంఆర్ సరఫరాలో వేగం పెంచాలని ఆదేశించారు.సిఎంఆర్ సరఫరాలో నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత మిల్లర్లపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.నిర్దేశిత సీఎంఆర్ లక్ష్యం,పూర్తి చేసిన సరఫరా,నిల్వ ఉన్న ధాన్యం,రోజు వారిగా తరలిస్తున్న ధాన్యపు లారీల వివరాలను మిల్లర్ల వారిగా సమీక్షించారు.రెవెన్యూ,సివిల్ సప్లయ్ అధికారులు క్షేత్ర స్థాయిలో మిల్లులను తనిఖీ చేసి సిఎంఆర్ ప్రక్రియ తీరు,మిల్లులో ధాన్యం నిల్వ, సా మర్థ్యం ,మిల్లులో నిల్వ ఉన్న ధాన్యం అన్ లోడింగ్ తదితర అంశాలను పరిశీలించి రోజువారి నివేదికలను అందజేయాలని తెలిపారు.ఈ సమావేశంలో డిఎస్ఓ కిరణ్ ,కుమార్‌డిఎం సివిల్ సప్లయిస్ వేణుగోపాల్,రె వెన్యూ, పౌరసరఫరాల అధికారులు,మిల్లర్లు,పాల్గొన్నారు.

# నేటి నుండి మండలంలో గ్రామసభలు

ప్రజాపక్షం/సుల్తానాబాద్ :తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలలో భాగంగా నేటి నుండి గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ మధుసూదన్ రెడ్డి తెలిపారు. సోమవారం స్థానిక తైసిల్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అర్హులైన ప్రజలందరికీ రేషన్ కార్డులతో పాటు సంక్షేమ పథకాలను అందించేందుకు గ్రామసభలు ఏర్పాటు చేస్తున్నారని తేదీ 21 నుండి 23 వరకు గ్రామసభలు కొనసాగుతాయని 21న ఉదయం 8:30 కు సుల్తానాబాద్, కనుకల, గొల్లపల్లి, కాట్నపల్లి, రేగడి మద్దికుంట,11:30 కు కందునూరి పల్లి, రాముని పల్లి, నారాయణరావు పల్లి, గట్టేపల్లి, అల్లిపూర్,2:30 కు కదంబపూర్, దుబ్బపేట్, నీరు కుల్ల, మియాపూర్, 22 న ఉదయం 8:30 సుద్దాల, తొగర్రాయి, భూపతిపూర్, చిన్నబొంకూర్,11:30 కు మంచిరామి, తొగరిపల్లి, చిన్నకల్వల, 2:30 కు గర్రెపల్లి, పూసాల, నారాయణపూర్,23 న ఉదయం 8:30 కు బొంతకుంటపల్లి, కందునూరిపల్లి,11:30 కు నరసయ్య పల్లి, దేవునిపల్లి,2:30 కు సాంబయ్య పల్లి గ్రామాలలో గ్రామసభలు ఉంటాయని ప్రజలందరూ సకాలంలో హాజరవాలన్నారు. రేషన్ కార్డుల అర్హులు అనర్హుల జాబితాను చదవి వినిపిస్తామని గతంలో ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్నవారు తిరిగి దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదని ప్రస్తుతం రేషన్ కార్డు రాని వారు దరఖాస్తు చేసుకోవాలని ఇది నిరంతర ప్రక్రియ అని వివరించారు గతంలో రేషన్ కార్డులు ఉన్నవారివి తొలగించలేదని కొత్తవారికి అర్హులకు అందించేందుకు ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని గ్రామసభలలో వివిధ కారణాల చేత అందుబాటులో లేనివారు తహసిల్ కార్యాలయం ఎంపీడీవో కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్లో దరఖాస్తు చేసుకోవచ్చని దీనితోపాటు మీ సేవ ప్రజాసేవ లో దరఖాస్తు చేసుకునే వీలు ఉందన్నారు. ఇది నిరంతర ప్రక్రియని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# గోసంగి సంఘాన్ని రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి చేయాలి..

ప్రజాపక్షం/ఖానాపూర్:గోసంగి సంఘ రాష్ట్ర ఆత్మీయ సమ్మేళనం.తెలంగాణ రాష్ట్ర గోసంగి కుల ఆత్మీయ సమ్మేళనం కరీంనగర్ జిల్లా కొత్తపల్లిలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గోసంగి కుల సభ్యులు మొదటగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.సభలో పాల్గొన్న గోసంగి కుల నాయకులు,తమ కులాన్ని ఇతర కులాలతో ఏకీభవింపజేసే విధంగా కుల ధ్రువపత్రాలు జారీ చేయడాన్ని తీవ్రంగా నిరసించారు.తెలంగాణ రాష్ట్రంలో గోసంగి కులానికి 30,000 నుండి 40,000 వరకు జనాభా ఉన్నప్పటికీ,వారు సరైన గుర్తింపు లేకుండా పేదరికంలో మునిగి ఉన్నారని చెప్పారు.తమ కులానికి ప్రత్యేక గుర్తింపు,జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించాలని,రాజకీయాల్లో,ఉద్యోగాల్లో తగిన ప్రాతినిధ్యం ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర స్థాయి ఎన్నికలు నిర్వహించి,కొత్తగా కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.రాష్ట్ర అధ్యక్షుడిగా మల్లెల సాయి చంద్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా జన్నారపు రాజేష్,ఉపాధ్యక్షుడిగా కాదాసు అరుణ్,ఔషదం రవీందర్,రాష్ట్ర మహిళా అధ్యక్షురాలిగా కిన్నెకా మల్లవ్వ,ఈ కార్యవర్గం గోసంగి కుల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేసారు.ఈ కార్యక్రమంలో దండు రాజేశ్వర్,బొల్లంపల్లి సారయ్య,పొద్దుటి సాంబయ్య,చుంచు మల్లయ్య,దండు మహేందర్,సురభి శంకరయ్య,రామస్వామి,జన్నారపు రాజు,సుంకరపెల్లి సారయ్య,రవీందర్ తదితరులు పాల్గొన్నారు.అలాగే ఖానాపూర్ మండలంలోని గోసంగి సంఘం సభ్యులు కూడా ఈ సమావేశంలో పాల్గొని తమ అభిప్రాయాలు వ్యక్తం చేశారు

# ఎన్నికల్లో ఆర్టిజన్లకు ఇచ్చిన హామీని ప్రభుత్వం నెరవేర్చాలి




ప్రజా పక్షం/పెద్దపల్లి ప్రతినిధి : ఒకే శాఖ ఉద్యోగులకు వేరువేరుగా సర్వీసు రూల్సు పెట్టి, ఆర్టిజన్లకు అన్యాయం చేయడం పట్ల పెద్దపల్లి బిజెపి మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామ క్రిష్ణారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ విద్యుత్ ఎస్ఈ కార్యాలయం వద్ద సోమవారం ఆర్టిజన్లు చేపట్టిన దీక్షకు సంఘీభావం తెలిపిన ఆయన మాట్లాడుతూ, విద్యుత్తు ఉత్పత్తి, సరఫర, పంపిణీ తదితర కీలకమైన విభాగాల్లో విద్యుత్ ఉద్యోగులతో సమానంగా పనిచేస్తున్న ఆర్టిజన్లను ప్రభుత్వం ధగా చేస్తోందని మండిపడ్డారు. రెండు సర్వీస్ రూల్స్ పెట్టి విద్యుత్ ఉద్యోగులకు ఒక తీరుగా, ఆర్టిజన్లకు మరొక తీరుగా వేతనాలు చెల్లించడం పట్ల అభ్యంతరం వ్యక్తం చేశారు. పర్మనెంటు ఉద్యోగులకు సౌకర్యాలు, హక్కులు, ప్రమోషన్స్, రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పిస్తున్నారనన్న ఆయన ఆర్టిజన్స్ విషయంలో ఆ రూల్సు ఎందుకు పాటించడం లేదని ప్రశ్నించారు. ఆర్టిజన్లను విద్యుత్ ఉద్యోగుల రూల్సులో చేర్చి కన్వర్షన్ చేయాలని గుజ్జుల డిమాండ్ చేశారు. గత అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ తాము అధికారంలోకి వస్తే ఆర్టిజన్స్ అందరినీ కన్వర్షన్ చేసి వారి విద్య అర్హతకు అనుగుణంగా ఉద్యోగాలు కల్పిస్తామని చేసిన వాగ్దానాన్ని నిలుపుకోవాలని సూచించారు. ప్రభుత్వం ఏర్పడి ఏడాది గడిచినా ఆర్టిజన్స్ సమస్యలను పరిష్కరించకుండా దాటేసే ధోరణి ప్రదర్శించడం సరైనది కాదని, ఇప్పటికైనా ఆర్టిజన్స్ జేఏసీ నాయకత్వంతో రాష్ట్ర ప్రభుత్వం చర్చలు జరిపి వారి న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని గుజ్జుల డిమాండ్ చేశారు. ఆర్టిజన్ల సమస్యలు పరిష్కరించే వరకు ఉద్యమానికి అండగా ఉంటామని గుజ్జుల స్పష్టం చేశారు. ఈ దీక్షలో టివిఏసి జాక్ చైర్మన్ మల్లారి కిషన్ రెడ్డి, కన్వీనర్ మట్ట రాజు, కో చైర్మన్లు దుర్గం విశ్వనాథ్, శ్రీనివాస్ రెడ్డి, ఎల్లయ్య, కో కన్వీనర్లు రఘు, సందీప్, కోశాధికారి దేవేందర్, రవి, సతీష్ రెడ్డి, శ్రీనివాస్, కృష్ణ, శరత్, రాజబాబు, సుమన్, నరసన్న, రాజేందర్,నరేష్, కుమార్, పాల్గొన్నారు.

# బిజెపి రామగిరి మండల అధ్యక్షుడిగా కొండు లక్ష్మణ్

ప్రజాపక్షం/రామగిరి :భారతీయ జనతా పార్టీ రామగిరి మ ండల ం అధ్యక్షులుగా రత్నాపూర్ గ్రామానికి చెందిన కొండు లక్ష్మ ణ్ మరియు కల్వచర్ల గ్రామానికి చెందిన తొట్ల రాజును జిల్లా కౌన్సిల్ సభ్యులు గా నియమిస్తూ రాష్ట్ర పార్టీ ఉత్తర్వులు జారీచేసింది.. ఈ సందర్భంగా కొండు లక్ష్మణ్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన పెద్దపెల్లి బిజెపి జిల్లా అధ్యక్షులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి కి మరియు బిజెపి పెద్దపెల్లి జిల్లా ఎన్నికల అధికారి అయ్యన్న, భూమన్న మరియు రామగిరి మండల ఎన్నికల అధికారి మచ్చ గిరి రాము మరియు బూత్ అధ్యక్షులకు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా రామగిరి మండలంలో మరియు మంథని నియోజకవర్గంలో బిజెపి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపడుతున్న పథకాలు అన్నిటిని ప్రజల్లోకి తీసుకువెళ్తామని మండల బిజెపి కార్యకర్తల్లో నూతన ఉత్సాహం నింపి గ్రామ గ్రామాన పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని ఆయన అన్నారు.

# జనవరి 21న తాగు నీటి సరఫరా నిలిపివేత

మిషన్ భగీరథ గ్రిడ్ ఇఇ కె.పూర్ణ చందర్

ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :పెద్దపల్లి జిల్లాలోని పెద్దపల్లి, సుల్తానాబాద్ పట్టణాలు, పెద్దపల్లి , శ్రీరాంపూర్ , జూలపల్లి , ఓదెల, ఎలిగేడు, సుల్తానాబాద్ మండలాలు, పాలకుర్తి మండలంలోని కొన్ని గ్రామాలలో జనవరి 21న త్రాగునీటి సరఫరా నిలిపివేయడం జరుగుతుందని ఈఈ మిషన్ భగీరథ గ్రిడ్‌కె.పూర్ణ చందర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అంతర్గంలోని ముర్మూర వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ వద్ద సంపు పైప్ లైన్ నిర్వహణ పనులు నిమిత్తం జనవరి 21న త్రాగునీటి సరఫరా నిలిపి వేస్తున్నామని, దీనివల్ల పెద్దపల్లి మున్సిపాలిటీ, పెద్దపల్లి శ్రీరాంపూర్ మండలాలు, ఓదెల మండలంలోని కొంత భాగానికి త్రాగునీటి సరఫరా ఆగిపోతుందని, ప్రజలు దీనిని గమనించాలని ఈఈ మిషన్ భగీరథ గ్రిడ్ ఆ ప్రకటనలో తెలిపారు.

# ఎమ్మెల్యేరామారావు పటేల్ పై దుష్ప్రచారం చేస్తే ఊరుకునేది లేదు..

ప్రజాపక్షం/బైంసా:ప్రజల కోసం నిరంతరం పనిచేస్తున్న ఎమ్మెల్యే రామారావు పటేల్ పై బిజెపి పార్టీపై దుష్ప్రచారం చేస్తే ఊరుకునే ప్రసక్తి లేదని బైంసా పట్టణ బిజెపి అధ్యక్షుడు మల్లేష్,కౌన్సిలర్లు గౌతమ్ పింగ్లె,నాయకులు రావుల పోశెట్టి,గాలి రవి,అనిల్,కాసర్ల ప్రవీణ్ హెచ్చరించారు.సోమవారం బైంసాలోని ఎమ్మెల్యే నివాసంలో బిజెపి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.నిరంతరం ప్రజల మధ్య ఉంటున్న ఎమ్మెల్యేను పనిగట్టుకుని దుష్ప్రచారం చేస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయన్నారు.ఇకనైనా తీరు మార్చుకోవాలని,ప్రచారం చేసిన చానళ్లపై చట్టపరంగా వెళ్లాల్సి వస్తుందని హెచ్చరించారు.సమావేశంలో మండల బిజెపి అధ్యక్షులు సిరం సుష్మ రెడ్డి,బిజెపి నాయకులు రాకేష్,రాజు,వెంకటేష్,దిలీప్,పాల్గొన్నారు.

# సుల్తానాబాద్ గ్రంథాలయానికి మహర్దశ



ప్రజాపక్షం/సుల్తానాబాద్: సుల్తానాబాద్ గ్రంథాలయానికి మహర్దశ రాబోతుంది. సోమవారం గ్రంథాలయాన్ని జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు అంతటి అన్నయ్య గౌడ్ పరిశీలించారు. సుల్తానాబాద్ గ్రంథాలయానికి నిధులు కేటాయించి గ్రంథాలయాన్ని అభివృ ద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందించారు. ఈ సందర్భంగా ఆ యన మాట్లాడుతూ గ్రంథాలయంలో సిసికెమెరాల ఏర్పాటు, ఇంటర్నెట్ సౌకర్యం, స్త్రీ పురుషులకు వేరువేరు రీడింగ్ రూములు, నూ తన ఫర్నిచర్ తో పాటు గ్రంథాలయ ఆవరణలో ముందు భాగంలో రేకుల షెడ్డు నిర్మాణం తదితర వాటిని ఏర్పాటు చేసేందుకు సంబంధిత వారిని పిలిచి పనులు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. గ్రంథాలయంలో విజ్ఞాన బుక్ లతోపాటు గ్రూప్స్ కు సంబంధించిన పుస్తకాలను అందుబాటులో ఉంచడం జరిగిందని గౌడ్ తెలిపారు నిరుద్యోగులు ,యువకులు ప్రతి ఒక్కరు గ్రంథాలయాన్ని సందర్శించి వాటిని వినియోగించుకోవాలని చైర్మన్ సూచించారు. తన వెంట కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## ట్రాఫిక్ నియమాలు పాటిద్దాం

### ప్రమాదాలు నివారిద్దాం

**ప్రజాపక్షం/గంభీరావుపేట:**జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా మండల కేంద్రంలో విద్యార్థులచే ర్యాలి నిర్వహించిన ఎస్సై శ్రీకాంత్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రొడ్డు పై వాహనాలు తోలు నాయమాలు జాగ్రతలు సూచనలు తెలిపారు. కార్యక్రామంలో పోలిసు సిబ్బంది విద్యర్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బిజెపిమండల అధ్యక్షుడిగా మారం నియామకం

**ప్రజాపక్షం/ముత్తారం :** బిజెపి ముత్తారం మండలం అధ్యక్షుడిగా మారం శ్రీనివాస్ రెడ్డిని నియమిస్తూ రాష్ట్ర పార్టీ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా మారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు చందుపట్ల సునీల్ రెడ్డి జిల్లా ఎన్నికల అధికారి అయ్యన్న భూమన్నకి అధ్యక్షులకు సీనియర్ నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపా రు.

## వాహనదారులు తప్పనిసరి ట్రాఫిక్ నిబందనలు పాటించాలి

### ఎస్ఐ తాజొద్దీన్



**ప్రజాపక్షం/బాన్సువాడ:**బాన్సువాడ మండలంలోని బుడ్మి చౌరస్తాలో సోమవారం ఎస్ఐ తాజోద్దీన్ ఆధ్వర్యంలో పోలీసులు వాహనాలు తనికీ చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరి పాటించాలని, వాహనదారులు వాహనానికి సంబంధించిన దృవపత్రాలను తప్పనిసరి దగ్గర ఉంచుకొని వాహనాల తనిఖీ చేసినప్పుడు పోలీసులకు సహకరించాలన్నారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది తదితరులున్నారు.

## బిసి సంక్షేమ క్యాలెండర్ ఆవిష్కరణ



**ప్రజాపక్షం/పిట్లం:**జాతీయ బిసి సంక్షేమ సంఘం 2025 నూతన సంవత్సర క్యాలెండర్‌ను జిల్లా బిసి వెల్ఫేర్ ఆఫీసర్ స్రవంతి సోమవారం ఆవిష్కరించారు. జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్‌ను కలిసిన బిసి సమస్యల గురించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జాతీయ బిసిసంక్షేమసంఘం కామారెడ్డి జిల్లా అధ్యక్షులు చింతల శంకర్‌నేత, చక్రధర్, యువజన జిల్లా విభాగం అధ్యక్షుడు శ్రావణ్‌కుమార్, మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు మంజుల, జిల్లా సోషల్ మీడియా ఇంచార్జ్ రాజేంధర్, జిల్లా కార్యదర్శి సూర్య, మల్లేష్, కామారెడ్డి మండల ఇంచార్జీ కె.జగదీశ్వర్, పట్టణ ఉపాధ్యక్షుడు కళా మహేంధర్, సదాశివనగర్ ఇంచార్జీ మామిడి రాజేష్, జిల్లా ఇసిమెంబర్ పెంటన్న, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ కవిత బాహుబలి డైలాగ్‌లు మానుకో

### ఎమ్మెల్సీ కవితపై బిజెపి ఫ్లోర్ లీడర్ స్రవంతిరెడ్డి ఘాటు వ్యాఖ్యలు

**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి:**ఎమ్మెల్సీ కవిత బాహుబలి డైలాగ్‌లు మానుకోవాలని, లిక్కర్ మీద ఉన్న శ్రద్ధ పసుపు బోర్డు మీద లేదని, పసుపు బోర్డు ఏర్పాటుపై ఎమ్మెల్సీ కవిత చేసిన వ్యాఖ్యలపై బీజేపీ ఫ్లోర్ లీడర్ ఘాటు సమాధానమిచ్చారు. బాహుబలి సినిమా డైలాగ్‌లు మాట్లాడితే ప్ర జలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. జిల్లా కేంద్రంలోని బీజేపీ జిల్లా పార్టీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. త్రిముఖ వ్యూహం పోరాటాలంటూ బాహుబలి సినిమా డైలాగుటు కొట్టడం ఇకనైనా మానుకోవాలన్నారు. మీకు లిక్కర్ మీద ఉన్న శ్రద్ధ ఏనాడైనా పసుపు బోర్డుపై ఉందా అని ప్రశ్నించారు. పసుపు రైతుల కోసం పోరాడి తీహార్ జైలుకు వెళ్లినట్లున్నది మీ డైలాగ్‌లు చూస్తుంటేనని స్రవంతిరెడ్డి ఎద్దేవా చేశారు.

పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో అన్నివర్గాల ప్రజలను గోస పెట్టారని విమర్శించారు. అధికారాన్ని అడ్డం పెట్టుకుని అడ్డగోలుగా ఆ స్తులు కూడా పెట్టుకోవడం తప్ప ప్రజలకు చేసిందేమి లేదన్నారు. కాంట్రాక్టర్లను, వైద్యులను, చివరకు అధ్యాత్మిక యోగ గురువు రాందేవ్‌బాబాను కమీషన్ల కోసం వేధించిన విషయాన్ని ప్రజలు మరిచిపోలేదన్నారు. ప్రతిరోజు పసుపు బోర్డుపై ఆలోచించే ఎంపి అరవింద్‌పై కవిత మాట్లాడటం దయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందన్నారు. మీతండ్రి కెసిఆర్ గురువైన డి.శ్రీనివాస్ కుమారుడు అరవింద్‌కు రాజకీయాలు తెలియవనడం సిగ్గుచేటన్నారు. సమావేశంలో కార్పోరేటర్లు ప్రవళిక పాల్గొన్నారు.

## ప్రజలకు అభివృద్ధి కళ్లకు కట్టినట్లు కనబడుతోంది

### ఎంఎల్ఎ డా.సంజయ్‌కుమార్



**ప్రజాపక్షం/జగిత్యాల టౌన్:** జగిత్యాల పట్టణంలో ప్రజలకు అభివృద్ధి కళ్లకు కట్టినట్లుగా కనబడుతుందని జగిత్యాల ఎంఎల్ఎ డా. సంజయ్‌కుమార్ అన్నారు. జగిత్యాల పట్టణంలో 14వ వార్డు 60లక్షలతో, 15వ వార్డులో 20 లక్షలతో, 31 వార్డులలో 20 లక్షల నిధులతో మొత్తంగా 1 కోటి రూపాయలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసి, 14వ వార్డులో ఎస్సీ కమ్యూనిటీ హాల్ నూతన భవనాన్ని ఎంఎల్ఎ డా.సంజయ్‌కుమార్ ప్రారంభించారు. ఈ సందర్బంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ పట్టణంలో అభివృద్ధి నిరంతర ప్రక్రియని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సహకారంతో జగిత్యాల పట్టణాన్ని అభివృద్దిలోనే రాష్ట్రంలో ముందువరుసలో ఉంచుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతిలక్ష్మ ణ్, వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం, కమిషనర్ చిరంజీవి, కౌన్సిలర్‌లు కూతురు పద్మ, తోట మల్లికార్జున్, ఆజార్, బాలే శంకర్, ఎఇ శరణ్, కౌన్సిలర్‌లు నాయకులు ఆయా వార్డు ప్రజలు మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు

## పోస్టు ఆఫీస్ భవన నిర్మాణానికై ఎంపికి వినతి



**ప్రజాపక్షం / ధర్మపురి :** నియోజకవర్గ కేంద్రంలో పోస్టు ఆఫీస్ కార్యాలయానికి పక్కా భవనం లేక మండల ప్రజల చాలా ఏళ్లుగా ఇబ్బందులు పడుతున్నారని నూతన భవన నిర్మాణానికి నిధులు కేటాయించాలని సోమవారం ధర్మపురిలో పర్యటించిన పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ, ప్రభుత్వ విప్ స్థానిక ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్‌కు భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు గాజు భాస్కర్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. స్థానిక పురపాలక సంఘం కార్యాలయం పక్కన గతంలో సొంత భవనంలో పోస్టాఫీస్ కార్యాలయం ఉండేదని భవనం శిథిలావస్థకు చేరగా కొన్నేళ్లుగా అద్దె భవనంలో కార్యాలయాన్ని నడుపుతున్నారని, ఇప్పటికే పోస్టాఫీస్‌ను మూడు సార్లు మార్చడంతో అసలు కార్యాలయం ఉందా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారని ఎంపికి, విప్‌కు వివరించారు. మున్సిపాలీటీ ఆఫీస్ పక్కనే ఉన్న సొంత స్థలంలో పోస్టాఫీస్ కార్యాలయానికి నూతన భవనం నిర్మించి సేవలు కొనసాగించాలని బిజెపి నాయకులు కోరారు. స్పందించిన ఎంపి, విప్‌లు త్వరలోనే నిధులు కేటాయించి భవన నిర్మాణం జరుపుతామని చెప్పారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు గాజు భాస్కర్, కుమ్మరి తిరుపతి, పిల్లి శ్రీనివాస్, ఆకుల శ్రీనివాస్, బెజ్జారపు లవన్, డి. శ్రీధర్, టి. సత్యనారాయణ, ఎస్. శ్యాం, ఎస్. మాధవ్, బి. రాజేష్, ఏ. నవీన్, కే. శివసాయి, హరీష్, మధుసూధన్, సికిందర్, సుధాకర్, కిషన్ పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు అండగా ఎమ్మెల్యే భరోసా



**ప్రజాపక్షం / మల్లాపూర్:**మండలంలోని పలుగ్రామాలలో ఇటీవలే మృతి చెందిన బాధిత కుటుంబ సభ్యులను, అనారోగ్య బారిన పడిన పలువురిని ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ పరామర్శించి భరోసా కల్పించారు. ఈ మేరకు సోమవారం మల్లాపూర్, రాఘవపేట, సిరిపూర్, కుస్తాపూర్, గొర్రెపల్లి గ్రామాలలో పర్యటించి బాధిత కుటుంబాలకు చెందిన వ్యక్తులను పరామర్శించి అండగా ఉంటారని హామీ ఇచ్చారు. టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు తోట శ్రీనివాస్, మాజీ జెడ్పిటిసి సంది రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మాజీ వైస్ ఎంపిపి గౌరు నగేష్, మాజీ ఎఎంసి చైర్మన్ నర్సయ్య, ఎంపిటిసిల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు ఏనుగు రామ్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ బద్దం అంజిరెడ్డి, నాయకులు కొమ్ముల జీవన్ రెడ్డి, బైరి రవికుమార్ గౌడ్, గోవింద్ నాయక్, రాకేష్ యాదవ్, ద్యాగ గంగారెడ్డి, కొంపల్లి రాజు, లక్ష్మ ణ్, లింగస్వామి తదితరులు ఉన్నారు.

### సహకార సంఘం ఏర్పాటు చేయాలని వినతి

**ప్రజాపక్షం/గొల్లపల్లి:**పాథమిక వ్యవసాయ సహకార సంఘాల .పునర్విభజనలో భాగంగా జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని శ్రీరాముల పల్లె గ్రామంలో ప్రాథమిక సహకార సంఘాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ గ్రామానికి చెందిన రైతులు ప్రభుత్వ విప్ ,ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్ కు వినతి పత్రం అందించారు .ప్రభుత్వం కొత్తగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు ఏర్పాటు చేస్తున్నందున గ్రామంలో సంఘాన్ని ఏర్పాటు చేసేలా చర్యలు చేపట్టాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. అనంతరం మున్నూరు కాపు కుల సంఘ భవనం ఏర్పాటు చేయాలని కోరుతూ మున్నూరు కాపు సంఘ కుల సభ్యులు విప్ కు వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి ,రాజేందర్ రెడ్డి గ్రామ రైతులు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 22న పెద్దపల్లిలో మందకృష్ణ సదస్సు

**ప్రజాపక్షం/పెద్దపల్లి టౌన్ :** ఈ నెల 22న పెద్దపల్లి అమర్ చంద్ కళ్యాణ మంటపంలో జరగనున్న సదస్సును విజయవంతం చేయాలని ఎంఎస్‌పి రాష్ట్ర నాయకులు అంబాల రాజేందర్, జిల్లా అధ్యక్షులు మంథని చందు పిలుపునిచ్చారు. పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో సోమవారం మీడియా సమావేశంలో మాట్లాడుతూ పెద్దపల్లిలో లక్ష డప్పులు, లక్షా గొంతులతో హైదరాబాద్లో నిర్వహించే సదస్సు సన్నాహక సమావేశానికి ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపకులు మంద కృష్ణ మాదిగ హాజరవుతున్నట్లు తెలిపారు. మంద కృష్ణ హాజరయ్యే సమావేశానికి జిల్లాలోని ప్రతి గ్రామం నుండి డప్పులతో మాదిగలు, కవులు, కళాకారులు, ఉద్యోగులు, మహిళలు, విద్యార్థులు, ఉప కులాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో పెద్దపల్లి ఎంఆర్‌పిఎస్ మండల ఇంచార్జీ అంబాల నరేష్, జిల్లా అధికార ప్ర తినిధి సిరిసిల్ల శంకర్, తాండ్ర శ్రీనివాస్ ఎమ్మెస్పి జిల్లా కార్యదర్శి కల్వల మల్లేష్, మండలకోఇంచార్జీ లక్ష్మ ణ్, పాల్గొన్నారు.

## ప్రైవేట్ స్కూల్ బస్సులను తనిఖీ చేసిన ఎస్ఐ


**ప్రజాపక్షం/గొల్లపల్లి :** జగిత్యాల జిల్లాలోని గొల్లపల్లి మండల పరిధిలో రోడ్డు రహదారి భద్రత మాసోత్సవంలో భాగంగా ప్రైవేట్ స్కూల్ బస్సులను సోమవారం స్థానిక ఎస్ ఐ చిర్ర సతీష్ తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి స్కూల్ బస్సులో ఎమర్జెన్సీ ఎగ్జిట్, ఫస్ట్ ఎయిడ్ బాక్స్ అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలనీ అన్నారు.డ్రైవర్,క్లీనర్ గాని ఎట్టి పరిస్థితిలో మద్యం తాగి డ్రైవింగ్ చేయకుడాదని ఆయన తెలిపారు.స్కూల్ బస్సులకు సంబంధించిన ఫిట్నెస్ సర్టిఫికెట్,ఆర్ సి,ఇన్సూరెన్స్ మిగతా అన్ని సర్టిఫికెట్స్ ఎప్పటికప్పుడు అప్డేట్ చేసుకోవాలని సూచించిన్నారు.ఈ కార్యక్రమంలో ప్రైవేట్ పాఠశాల యాజమాన్యం,డ్రైవర్లు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్‌టిసి బస్సుల సంఖ్య పెంచండి...




**ప్రజాపక్షం/బీర్‌పూర్:**జగిత్యాల జిల్లా నుండి బీర్‌పూర్ మండలంకి కమునూర్ కలమడుగు బ్రిడ్జి అయినందున రవాణా సౌకర్యం పెరగడం వలన ప్రతిరోజు జగిత్యాల జిల్లా కు అవసర నిమిత్తం దస్తురాబాద్ మండల్ నుండి జన్నారం మండలం నుండి కడెం మండలం నుండి నిత్యం ప్రజలు ఎక్కువ సంఖ్యలో రావడం వలన ఆర్‌టిసి బస్సుల్లో కెపాసిటికి మించి ప్రయాణికులు రావడంతో బీర్‌పూర్ మండలం వచ్చేసరికి బస్సులో ఎక్కడానికి మహిళలు వృద్దులు చాలా ఇబ్బంది పడుతున్నారు. అలాగే బస్సులో నిల్చోవడానికి స్థలం లేకపోవడంతో ఏమీ చేయాలో అర్థం కాక ఉక్కిరి బిక్కిరి అవుతున్న బీర్‌పూర్ మండల ప్రజలు దీనిని దృష్టిలో పెట్టుకొనిఆర్‌టిసిఅధికారులు ప్రజాప్రతినిధులు బ స్సుల సంఖ్య పెంచాలని బీర్‌పూర్ మండల ప్రజలు కోరుతున్నా రు.

## తాగునీరు సరఫరా కావడం లేదని ప్రజావాణిలో ఫిర్యాదు



**ప్రజాపక్షం/పిట్లం:**పిట్లం తహసీల్దార్ కార్యాలయంలో ప్రతీ సోమవారం మాదిరిగా జిల్లా ఉన్నతాధికారుల ఆదేశానుసారం ప్రజావాణి కార్యక్రమాన్ని తహసీల్దార్ వేణుగోపాల్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ ప్రజావాణిలో మండలకేంద్రంలోని శాంతీనగర్ కాలనీవాసులు తమ కాలనీలో తాగునీరు సక్రమంగా సరఫరా కావడం లేదని , పలు మార్లు పంచాయతీ కార్యదర్శికి విన్నవించినా సమస్యను పరిష్కరించలేదని, వేసవికాలం రానుండడంతో త్వరితగతిన తాగునీటి సమస్యకు పరిష్కారం చూపాలని కాలనీవాసులు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అన్నిశాఖల అధికారులు, ఎంపిడిఒ కమలాకర్, ఎంఇఒదేవిసింగ్, ఆయాశాఖల అధికారులు పాల్గొన్నారు.

## పాఠశాల బస్సులను తనిఖీ చేసిన ఎస్ఐ



**ప్రజాపక్షం/మల్యాల:** జగిత్యాల జిల్లా మల్యాల మండలంలోని పలు ప్రైవేట్ పాఠశాలలను సందర్శించి బస్సులను, వ్యాన్లను సోమవారం మల్యాల ఎస్ఐ నరేష్ కుమార్ తన సిబ్బందితో కలిసి విస్తృతంగా తనిఖీ చేశారు. బస్సులకు సంబంధించిన పేపర్లు, వాహనాలు ఫిట్‌నెస్‌గా ఉన్నాయో లేవా అని చెక్ చేశారు. డ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధనలు, రహదారి భద్రత పై అవగాహన కల్పించి, రోడ్డు ప్రమాదాలు జరుగకుండా జాగ్రత్తగా వెళ్లాని పలు సూచనలు చేశారు.

## ఇరుకు రోడ్లతో కష్టాలు ఎన్నాళ్లు..?



**ప్రజాపక్షం/బీర్‌పూర్:** జగిత్యాల జిల్లాలో బీర్‌పూర్ మండలం ఏర్పడి సంవత్సరాలు గడిచిన బీర్‌పూర్‌లో రోడ్లు మాత్రం ఏమీ మారలేదని ప్రముఖ లక్ష్మీ నరసింహస్వామి కమాన్ రోడ్డ ప్రక్కన డ్రైనేజీ వ్యవస్థ అస్థవ్యస్తంగా తయారైందని ఒక్క ఫోర్ వీలర్ వెహికల్ వస్తే బైక్ వెళ్లడానికి కూడా వీలు లేకుండా ఉందని ప్రమాదాలు జరిగితే తప్ప అధికారులు పట్టించుకోరా మండల ప్రజలు తమ గోడును తెలుపుతున్నారు. ఇరుకూరులతో ఎన్నేళ్లు బీర్‌పూర్ మండల ప్రజల కష్టాలని తెలుపుతూ ఫిబ్రవరి నెలలో నరసింహస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదిలాబాద్, నిర్మల్, కరీంనగర్, జగిత్యాల్ జిల్లా వాసులు రావడంతో ఇరుకురోడ్లతో ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని మండల ప్రజలు కోరుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి లక్ష్మీ నరసింహస్వామి కమాన్ దగ్గర ఉన్న డ్రైనేజ్ వ్యవస్థను బాగు చేసి ఇరుకు రోడ్ల సమస్యలను తీర్చాల్సిందిగా కోరుతున్నారు

## కళకళలాడుతున్న గ్రామ పంచాయితీ..



**ప్రజాపక్షం/బీర్‌పూర్:**జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండల కేంద్రంలోని గ్రామపంచాయితీ కార్యాలయంకి ప్రహారీ గోడతో పాటు నూతనంగా కొత్త గేటును ఏర్పాటుతో గ్రామ పంచాయితీకి కొత్తగా కళ వచ్చిందని బీర్‌పూర్ ప్రజలు గ్రామ కార్యదర్శి టి. రవిని అభినందించారు. గత కొన్ని సంవత్సరాల నుండి ప్రజాప్రతినిధులు చేయని పని గ్రామ కార్యదర్శి చేశారని, ముందు ముందు గ్రామాన్ని అభివృద్ధి బాటలో నడపాలని ప్రజలు కోరుతున్నారు.

## నిత్య జీవితంలో క్రీడలు ఒక భాగం కావాలి




**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** నిత్య జీవితంలో యువత, స్టూడెంట్స్ కు క్రీడలు ఒక భాగం కావాలని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు.సుల్తానాబాద్ పట్టణంలోని దర్గా వీధిలో షేక్ చాంద్ పాషా స్మారకార్థం ఆయన సోదరుడు షేక్ బాబర్ ఆధ్వర్యంలో రెండు రోజులపాటు నిర్వహించిన మండల స్థాయి షటిల్ టోర్నమెంట్స్ ఆదివారం రాత్రి ముగిసాయి. ఇందులో విజేతలైన జట్లులకు బహుమతులను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణా రావు మాట్లాడుతూ దేహ దారుడ్యానికి, మానసిక ఉల్లాసానికి, క్రమశిక్షణకు క్రీడలు దోహదపడతాయని చెప్పారు.షేక్ చాంద్ పాషా స్మారకార్థం ఆయన సోదరుడు షేక్ బాబర్ క్రీడలు నిర్వహించడం అభినందనీయమన్నారు. క్రీడలకు తనవంతు ప్రోత్సాహం ఎప్పటికీ ఉంటుందన్నారు. ఈ టోర్నమెంట్స్ లో విన్నర్ గా నిలిచిన గర్రెపల్లి జట్టుకు రూ.4,016, రన్నర్ సుల్తానాబాద్ జట్టుకు రూ.2016, మూడవ బహుమతి సుల్తానాబాద్ జట్టుకు షీల్డ్ లు, బహుమతులు ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అంతటి పుష్పలత, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు వేగోళం అబ్బయ్య గౌడ్, కౌన్సిలర్ నిషాద్ రఫీక్, సీనియర్ జర్నలిస్ట్ సామల హరికృష్ణ, డి.మధు, గోరే, పుచ్చు, సలీం, రఫీక్, అన్ను, కార్తీక్, నిర్వహణ కమిటీ ఇక్బాల్, నవీద్జ పాల్గొన్నారు.

## జన'వర్రీ..!'

**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట:**నూతన సంవత్సరంలో జనానికి నూతన ప్రభుత్వం కొత్తగా ప్రారంభించిన కొత్త సంక్షేమ ఫలాలు ఇస్తామని చెప్పింది.ఇందిరమ్మ ఇళ్ళు,రైతుభరోసా,అభయహస్తం భరోసాకు కావలిసిన నిధులు సమకూరుస్తున్నరా లేదా అని ప్రజలు డైలమాలో ఉన్నారు. ఇళ్ళు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్ళు నిర్మించుకోవడానికి ఐదు లక్షల రూపాయలు మొదట విడతగా ఆర్థిక సహాయం చేస్తామని ప్రజాప్రభుత్వం చెప్పింది.ఫిబ్రవరిలో సైతం రైతుభరోసా 26 తర్వాత వరకు వేయిట్ చేయాల్సిందేనని అంటున్నారు.అప్పటివరకు ఇస్తార లేదానని అందోళనలో ఉన్నారు.ప్రజాప్రతినిధులు ఖచ్చితమైన భరోసా ఇవ్వాలని అంటున్నారు.నెల జీతాలు,పెన్షన్లకు ఖజానాలో ఎక్కువ నిధులు అవసరమౌతాయి.నాయకులు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటామా లేదనని ఆలోచిస్తున్నారు.బడ్జెట్‌లో వేల కోట్లు అవసరమగుతాయి.గత ప్రభుత్వం తెచ్చిన అప్పులకు నెలవారి వడ్డీలకే సరిపోతుందని కొంతమంది ప్రతినిధులు సంశయంలో ఉన్నా రు.భూమి లేని వ్యవసాయ రైతు కూలీలకు ఏడాదికి పన్నెండు వేలు ఇస్తామని సీఎం నిర్ణయించారు. ఏది ఏమైనా అధికారిక లెక్కల సర్వే అతిత్వరగా నిర్ణయించి ప్రజలకు లబ్దిచేకూర్చనుంది.ప్రస్థుత పరిస్థితిలో జనవరి,ఫిబ్రవరి నెలలో ప్రజలకు న్యాయం చేయాలని కాంగ్రెస్ పార్టీ భావిస్తోంది.రొటిన్‌గా ఇచ్చే ప్రభుత్వ సంక్షేమ పథకాలను అమలు చేకూర్చాలని ప్రజలు వేచిచూస్తున్నారు.

## గ్రామసభల ద్వారా అర్హులకు సంక్షేమ పథకాలు



**ప్రజాపక్షం/అంతర్గాం :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా సంక్షేమ పథకాలను అర్హులకు అందజేయనున్నట్లు పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండల తహసీల్దారు తూము రవీందర్ పటేల్, ఎంపిడిఓ ఎం.ఎ. అలీమ్‌లు తెలిపారు. సోమవారం తహసీల్ కార్యాలయంలో జరిగిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడారు. మంగళవారం నుంచి 3 రోజులపాటు మండలంలోని 16 గ్రామాల్లో గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ నిబంధనల మేరకు ఇప్పటికే లబ్ధిదారుల జాబితాను రూపొందించామన్నారు. గ్రామసభల్లో జాబితాలను ప్రకటిస్తామని అభ్యంతరాలుంటే తెలుపాలని అనర్హులుంటే వారి పేర్లు తొలగిస్తామన్నారు. జాబితాలో పేర్లు రానీ వారు గ్రామసభల్లో తిరిగి దరఖాస్తు చేసుకోవాలన్నారు. వాటిని పరిశీలించి అర్హులను పథకాలకు ఎంపిక చేస్తామన్నారు. లబ్ధిదారుల ఎంపిక విషయంలో ఏవరూ కూడ పైరవీకారులు, దళారుల మాయ మాటలు నమ్మి మోసపోవద్దన్నారు. ఈ విషయమై నేరుగా అధికారులను సంప్రదించాలన్నారు. గ్రామసభల్లో ప్రజలు పాల్గొని శాంతియుతంగా కార్యక్రమాలు జరిగేలా సహకరించాలని కోరారు. మొదటి రోజైన మంగళవారం ఆకెనపల్లి, సోమనపల్లి, గోయల్‌వాడ, టీటీఎస్ అంతర్గాం, మద్దిర్యాల, ఇస్సంపేటల్లో గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు.

## విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులదే

### జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం




**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి:**విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని విద్యార్థులను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దడమే ఉపాధ్యాయుల ముఖ్య లక్ష్యంగా ముందుకెళ్లాలని ఎమ్మెల్యే భూపతిరెడ్డి అన్నారు. సోమవారం నగరంలోని న్యూఅంబేద్కర్ భవన్‌లో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని డీఈఓ అశోక్ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల సన్మానం, గురు పూజోత్సవం 2024 ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులు 11 మందిని, రాష్ట్రస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ సందర్భంగా రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ రఘోత్తన్‌రెడ్డి, మేయర్ నీతూకిరణ్, నుడా చైర్మన్ కేశ వేణు, సీతయ్య, వినోద్‌కుమార్, మోహన్‌రెడ్డి, దేవేందర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గ్రామ సభల తేదీలు ఖరారు



**ప్రజాపక్షం/మల్యాల:**ఈనెల 26 నుంచి రైతు భరోసా, ఇం దిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డు పథకాలు ప్రవేశపెటనున న్న ఈ నాలుగు పథకాలపై జగిత్యాల జిల్లా మల్యాల మండలంలోని 19 గ్రామాల్లో ఈ నెల 21 నుండి 24 వరకు నిర్వహించనున్న గ్రామ సభల తేదిలను ప్రత్యేక అధికారుల వివరాలన ఎంపిడిఓస్వాతి తెలిపారు. గ్రామాల వారీగా చూస్తే 21న ఒబులాపూర్‌కు నాయబ్ తహసీల్దార్ నీత, గొర్రెగుండంకు ఎంపిఓ ప్రవీన్, గుడిపేటకు విఎ ఎస్ రాజుకుమార్, 22న సర్వపూర్‌కు చంద్రం ఎం ఎ ఒదీపక్, బల్వంతపూర్‌కు ప్రవీణ్,ఎంపిఓ,నూకపెల్లికి జ్ఞానేశ్వర్ ఎఇ, రామన్నపేటకి మునీంధర్‌విఎ ఎస్, 23న మ్యాడంపెల్లికి స్వాతి ఎంపిడిఓ, తక్కల్లపెలికి జయ సింహరావు ఎం ఇఓ, లంబాడిపెల్లికి చంద్ర దీపక్, మానాల కు మున్వర ఎఇ , రాంపూర్‌కు నీతా, 24న ముత్యంపేటకు స్వాతి, తాటిపెల్లి కి ప్రవీణ్, గొల్లపెల్లికి మున్వర్, రాజారంకు జయ సింహరావు, పోతారంకు జ్ఞానేశ్వర్, మల్యాలకు మనోజ్‌కుమార్ డిసిఓ నేతృత్వం వహిస్తారని ఎంపిడిఓ స్వాతి తెలిపారు. అలాగే మండలంలోని లబ్దిదారుల ఎంపిక ప్రక్రియ ముగిసిందని గ్రామ సభలలో లబ్దిదారుల పేర్లను వెల్లడిస్తారని ఆమె తెలిపారు.

## దీర్ఘకాలిక ఋణాలు వినియోగించుకోవాలి..

### - సింగిల్విండో చైర్మెన్ గుండారపు కృష్ణారెడ్డి

**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట:**మండలంలోని ప్రాథమిక సహకార సంఘం వద్ద రైతులు దీర్ఘకాలిక ఋణాలకు సంబంధించిన ఐదుగురు రైతులకు పీఏసీఎస్ గుండారపు కృష్ణారెడ్డి చేతుల మీదుగా చెక్కులను అందించారు.సోమవారం లబ్దిదారులు అయిన రైతులకు 22,00,000 లక్షల రూపాయలు విలువ చేసే ఐదు చెక్కులు నారయణపూర్,బొప్పాపూర్,సింగారం రైతులకు అందించారు.వ్యవసాయ అనుబంధ రంగాలను అభివృద్ధి పరచడంకోసం దీర్ఘకాలిక ఋణాలు మంజూరు చేస్తున్నాయని చైర్యెన్ కృష్ణారెడ్డి అన్నారు.కార్యక్రమంలో వైస్ చైర్మెన్ జంగిటి సత్తయ్య,డైరక్టర్లు కోనేటి సత్తయ్య,నర్సింహారెడ్డి,రాంచంద్రం రెడ్డి,ప్రభాకర్‌రెడ్డి,సుధాకర్,సెక్రటరి కిషోర్‌కుమార్ సంఘ సిబ్బంది పాల్గొన్నారు.

## ట్రాఫిక్‌రూల్స్ పాటించాలి..

**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట :**రోడ్డుప్రమాదాల నివారణ ప్రతిఒక్కరి భాధ్యత అని ఎల్లారెడ్డిపేటసిఐ శ్రీనివాస్‌గౌడ్,ఎస్సై రమాకాంత్ పేర్కొన్నారు.సోమవారం ట్రాఫిక్ పోలీస్ అద్వర్యంలో కళాశాల విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలు.రాష్‌డ్రైవింగ్,ట్రిపుల్ రైడ్,హె ల్మెట్ ఉపయోగంపై అవగాహన కల్పించారు.ఠాణానుండి కొత్త బస్టాండ్ వరకు విద్యార్థులు పలు జాగ్రత్తలపై నినాదాలు చేసుకుంటు వెళ్లారు.అతివేగం ప్రమాదకరమని,చరవాణి ఉపయోగిస్తు డ్రైవింగ్,సీటు బెల్టు దరించకపోతే భారిగా జరిమానాలతో పాటు,అదే తప్పిదంతో ఉంటే శిక్షకూడ పడుతుందని అన్నారు.విద్యార్థులు వలయాకారం లో ఉండి ట్రాఫిక్ నిభందనలపై అధికారులు తెలియచేశారు.కార్యక్రమంలో ఎల్లారెడ్డిపేట విద్యార్థిని,విద్యార్థులు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ముస్తాఫా నగర్ గ్రామ శివారులో చిరుత సంచారం

**ప్రజాపక్షం/గంభీరావుపేట :**గంభీరావుపేట మండలంలోని ముస్తాఫా నగర్ గ్రామ శివారు ప్రంతంలో చిరుత సంచారం. గ్రామ రైతు రాసమల్ల రాజు పంట పోలం వద్ద కట్టెసి ఉన్న గేదెలపై దాడి చేయగా దాడిలో దుడా మృతి చేందినది. ఇ ఘటన ఆదివారం రాత్రి జగినట్టు రాజు తెలిపారు. ఘటన స్థలానికి అటవి శాఖ అధికారులు చేరుకుని అనావాళ్లను చుసి చిరుత దాడి చేసిట్లు ఫారెస్ట్ రేంజ్ అధికారిని కల్పనా తెపారు. ఇ ఘటన ప్రభుత్వం దృష్టికి తెలిపి రైతు కు నష్టపరిహారం అందేలా చుస్తము అన్నారు. అనంతరం గ్రామస్తులతో సమావేశం యేర్పాటు చేశి. పంట పోలలకు ఓంటరిగా వేళ్లవద్దు పోలం నుండి సయంకాలం లోపు ఇంటికి చేరుకొవలి పశువులను రాత్రి వేళ ఇంటి వద్దె ఉంచుకోవాలని. పలు సుచానాలు చేశారు. కార్యక్రామంలో డిప్యూటీ రేంజ్ అధికారిని అంజలి బీట అధికారి రమేష్ ఫీల్డ్ అధికారి లింగం గ్రామస్తులు ఉన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు

**ప్రజాపక్షం/అంతర్గాం :** పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండల కేంద్రంలో సోమవారం మూర్మూర్ నుంచి అంతర్గాం వైపుకు వెళ్తున్న ద్విచక్ర వాహనదారుడు గుమ్ముల రాజును ఎదురుగా వస్తున్న ఇసుక ట్రాక్టర్ ఢీకొన్నది. ఈ ప్రమాదంలో రాజు తలకు తీవ్ర గాయమవగా కరీంనగర్ ఆస్పత్రికి తరలించారు. అతడి పరిస్థితి విషమ ంగా ఉంది. వెల్గటూర్ మండలం అంబర్‌పేటకు చెందిన రాజు స్థా నిక ఎల్లంపల్లిలోని తన అత్తగారింటికి వచ్చి వెళ్తుండగా ఈ ప్ర మాదం చోటు చేసుకున్నది. అంతర్గాం పోలీసులు విచారణ చేపడ్తున్నారు.

## నల్ల బ్యాడ్జీలతో ఉపాధ్యాయుల నిరసన

**ప్రజాపక్షం/ఎడపల్లి:**రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం తొక్కుగూడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాములుపై కొందరు వ్యక్తులు పాఠశాలకు వచ్చి విచక్షణ రహితంగా దాడికి పాల్పడటాన్ని ఎడపల్లి మండల ఉపాధ్యాయ సంఘాలు తీవ్రంగా ఖండించాయి. ప్రధానోపాధ్యాయులు రాములపై దాడి చేసిన దుండగులను శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఎడపల్లి మండలంలోని ఆయా పాఠశాలల్లో ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలను ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయ సంఘాల నాయకులు మాట్లాడుతూ.. పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడి చేత విద్యార్థి కాళ్లు మొక్కించడం అనేది సభ్య సమాజం తలదించుకొని, సిగ్గు పడే చర్యగా ఉందన్నారు. ప్రధానోపాధ్యాయులపై విచక్షణ రహితంగా దాడి చేసిన వారిని ప్రభుత్వం కఠినంగా శిక్షించాలని వారు కోరారు.

## గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించాలి

### అదనపు కలెక్టర్ లత

ప్రజాపక్షం/జగిత్యాల ప్రతినిధి : గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని అడిషనల్ కలెక్టర్ బి.ఎస్. లత అధికారులను ఆదేశించారు. సోమవారం ఐ.డి.ఓ.సి సమావేశ మందిరంలో అన్ని శాఖల అధికారులతో గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై అడిషనల్ కలెక్టర్ లత సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ లత మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా వేడుకలు సజావుగా జరిగేలా ఆయా శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో వేడుకలు నిర్వహించనున్నందున అందుకను గుణంగా వేదిక, సీటింగ్ ఏర్పాట్లను పక్కాగా చేసుకోవాలని అన్నారు. ప్రొటోకాల్ ను అనుసరిస్తూ అతిథులకు ఆహ్వానాలు పంపాలని సూచించారు. జాతీయ భావన పెంపొందేలా విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని అన్నారు. అత్యవసర పరిస్థితుల్లో తక్షణ చికిత్స అందించేలా వైద్య బృందాన్ని వేడుక స్థలం వద్ద అందుబాటులో ఉంచాలన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీభీమ్ రావ్, జగిత్యాల ఆర్.డి.ఒ మధు సూదన్, డి.ఆర్.డి.ఒ రఘు వరణ్, ఎ ఒహన్మంత రావు, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## విద్యాశాఖాధికారికి వినతి

ప్రజాపక్షం/మెట్‌పల్లి :తెలంగాణ రాష్ట్ర ఎఐటియుసి అనుబంధ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం రోజున మెట్ పల్లి పట్టణంలోని మండల విద్యాశాఖ అధికారికి మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ పెరుగుతున్న ధరల గురించి వినతి పత్రం అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు వారానికి మూడుసార్లు కోడిగుడ్లు ఇవ్వాలని ఆదేశించారు వీటి ధర ఒక కోడి గుడ్డుకు 5/ రూపాయల చొప్పున ఇస్తామన్నారు కానీ మార్కెట్ ధర రూ:లు 8/ గా ఉన్నాయి దీనికి అదనంగా 3/ రూ: నష్టపోతున్నామన్నారు. కావున మార్కెట్ ధరలకు అనుకూలంగా కోడిగుడ్డు ధరలు లేనందువలన విద్యార్థులకు అందించలేమని ప్రభుత్వమే పూర్తిగా కోడిగుడ్లను సరఫరా చేయాలన్నారు. అలాగే ప్రభుత్వం చెల్లిస్తామన్న రూ: 10,000 వేతనం వెంటనే చెల్లించాలి మెనూ చార్జీలు ప్రతి విద్యార్థికి రూ: 25/ చెల్లించాలి సందర్భంలో జరుగుతున్న ప్రమాదాలకు జీవిత బీమా సౌకర్యం కల్పించాలి. గత 9 నెలలుగా పెండింగ్లో ఉన్న బిల్లులు చెల్లించాలన్నారు ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా నాయకుడు ఎండి ఉస్మాన్ మధ్యాహ్న భోజన వర్కర్స్ పి సులోచన, కే సరస్వతి, లావణ్య, గంగు, సాలమ్మ పాల్గొన్నారు.

## ఎటిసి సెంటర్ నిర్మాణాన్ని వేగవంతంగా పూర్తి

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి:పెద్దపల్లి ఐటిఐ సెంటర్ ప్రాంగణంలో జరుగుతున్నఎటిసి భవన నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఐటిఐ ప్రాంగణంలో జరుగుతున్న ఎటిసి భవన నిర్మాణ పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ 6 ట్రేడ్ లతో యువతకు ఉపాధి శిక్షణ అందించేందుకు ఐటిఐ ప్రాంగణంలో నిర్మిస్తున్న ఎటిసి (అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్) భవన నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని, జనవరి నెలాఖరులోపు నిర్మాణ పనులను పూర్తి చేసి పరికరాలను అమర్చెందుకు అందుబాటులోకి తీసుకొని రావాలని కలెక్టర్ తెలిపారు.6 ట్రేడ్ కోర్సులకు సంబంధించి పరికరాలు ఐటిఐ కు చేరుకున్నాయని, భవన నిర్మాణం పూర్తయి అందుబాటులోకి వస్తే 25 రోజులలో సంబంధిత పరికరాలను ఇన్ స్టాల్ చేసి యువతకు శిక్షణ తరగతులు ప్రారంభించవచ్చని అధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకుని వచ్చారు. చివరి దశలో ఉన్న భవన నిర్మాణ పనులను నాణ్యతతో వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ఐటిఐ ప్రిన్సిపాల్ వెంకట్ రెడ్డి , సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఫీల్డ్ వెరిఫికేషన్ వివరాల తనిఖీ

ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి:ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత (రేషన్ కార్డులు), ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల ద్వారా అర్హులైన వారికి లబ్ధి చేకూర్చేందుకు వీలుగా అధికారులు క్షేత్రస్థాయి పరిశీలన జరిపి రూపొందించిన వివరాలను కలెక్టర్ తనిఖీ చేశారు. చందూర్, అక్బర్‌నగర్, రుద్రూర్ గ్రామాలను కలెక్టర్ సోమవారం సందర్శించారు. స్థానిక అధికారులతో భేటీ అయ్యి, ఆహార భద్రత (రేషన్) కార్డులు, రైతు భరోసా పథకాలకు సంబంధించి క్షేత్రస్థాయి పరిశీలన ద్వారా సేకరించిన వివరాలపై అడిగి తెలుసుకున్నారు. రేషన్ కార్డుల కోసం వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలని, కుటుంబ సభ్యుల ఆధార్ నెంబర్ ద్వారా వారి పేర్లు ఎక్కడైనా రేషన్ కార్డులో ఉన్నాయా లేవా అన్నది నిర్ధారించుకోవాలని సూచించారు. అక్బర్‌నగర్ శివారులోని భూములతో పాటు, రుద్రూర్ బస్టాండ్ వెనుక భాగాన 897 నుండి 957 వరకు గల సర్వే నెంబర్లలోని భూములకు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఎలాంటి పంటలు సాగు చేయకుండా వ్యవసాయేతర అవసరాలకు భూములను వినియోగిస్తుండటాన్ని లేఅవుట్ చేసి ప్లాట్లుగా మార్చటాన్ని గమనించిన కలెక్టర్, అధికారులకు వివరాలు అడిగి తెలుసుకున్నారు. వ్యవసాయయోగ్యంలో లేని భూములను పక్కాగా గుర్తించాలని, క్రాప్ బుకింగ్, భువన్ యాప్‌ల సహాయంతో వెరిఫికేషన్ చేయాలన్నారు. అధికారులు సేకరించిన క్షేత్రస్థాయి వివరాలతో కూడిన రిజిస్టర్లను తనిఖీ చేసి గ్రామసభల నిర్వహణపై సూచనలు చేశారు. ఎలాంటి తప్పిదాలు, గందరగోళానికి తావు లేకుండా పకడ్బందీగా గ్రామసభలు నిర్వహించేలా అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట బోధన్ సబ్‌కలెక్టర్ వికాస్‌మహతో, చందూర్ ఎంపిడిఒనీలావతి, తహసీల్దార్ శాంత, అధికారులున్నారు.

## రాములుపై దాడి చేసిన వారిని శిక్షించాలి

### టిఆర్‌టిఎఫ్ రాజన్న సిరిసిల్లజిల్లా అధ్యక్షుడు బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్

ప్రజాపక్షం / రాజన్న సిరిసిల్ల ప్రతినిధి:ప్రధానోపాధ్యాయుడు కంబలి రాములుపై దాడికి నిరసనగా ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి భోజన విరామ సమయంలో టిఆర్‌టిఎఫ్ జిల్లా అధ్యక్షుడు బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కృష్ణ ప్రసాద్ గౌడ్ మాట్లాడారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం తుక్కుగూడ ఉన్నత పాటశాల ప్రధానోపాధ్యాయులు కంబలి రాములుపై డిసెంబర్ 21న కొందరు వ్యక్తులు పాఠశాలలోకి చొరబడి విచక్షణ రహితంగా మూకదాడికి పాల్పడ్డారన్నారు. ఇదే కాకుండా వివిధ సందర్భాల్లో పాఠశాలల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులపై జరుగుతున్న దాడులను ఖండించారు. ఇలాంటి చర్యలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠినమైన చట్టాలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సంఘటనపై జనవరి 12న తెలంగాణ విద్యాపరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో 23 ఉపాధ్యాయ సంఘాలు పాల్గొని దాడులకు పాల్పడ్డ వారిపైన చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ, నిరసనగా జనవరి 20న పాఠశాలకు నల్ల బ్యాడ్జీలు ధరించి హాజరుకావాలని పిలుపునిచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్‌టిఎఫ్ నాయకులు విక్కుర్తి హనుమండ్లు గౌడ్, ప్రధానోపాధ్యాయులు కన్నా ప్రవీణ్ కుమార్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు వేముల జ్ఞానేందర్, సంతోష్, సబిత, వనిత, స్వాతి, రాజమణి, రేణుక, ప్రవళిక తదితరులు పాల్గొన్నారు.

## ఏకాగ్రతే ఉన్నత విద్యాభ్యాసానికి సోపానం

ప్రజాపక్షం/గంగాధర:విద్యార్థులు ఎటువంటి ఆలోచనలు చేయకుండా ఏకాగ్రతతో చదివితే ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాలు సాధ్యపడతాయని ప్రముఖ స్పీకర్ సాయి బాబు సూచించారు. గంగాధర మండలం గర్శకుర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం విద్యార్థులకు మోటివేషన్ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యాభ్యాసం చేసే విద్యార్థులు మొబైల్ ఫోన్ కు అడిక్ట్ కావడం కారణంగా మంచి కన్నా చెడు వ్యాపకాలే పెరుగుతాయన్నారు. స్మార్ట్ ఫోన్లు వినియోగించే విద్యార్థులు మంచిని స్వీకరించి చెడును చూడకుండా వదిలేయాలని సూచించారు. పరీక్షలు దగ్గర పడుతున్న ఈ సమయంలో స్మార్ట్ ఫోన్లనను పక్కన పెట్టి పుస్తక పఠనంపై దృష్టి సారించాలన్నారు. విద్యాభివృద్ధి దశలో చెడు వ్యసనాలు, అలవాట్లకు లోనుకాకుండా జాగ్రత్త పడితే భవిష్యత్తు బాగుపడుతుందనే విషయం విద్యార్థులు



గ్రహించాలన్నారు. క్రమశిక్షణ, శ్రద్ధాసక్తులు చూపడం వల్ల ఏకాగ్రత పెరుగుతుందని, తద్వారా ఆశించిన మంచి ఫలితాలు వస్తాయన్నారు. ఉపాధ్యాయులు బోధించే అంశాలు, చెప్పే పాఠ్యాంశాలు శ్రద్ధగా విని చదవడం వల్ల మేధాశక్తి పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శశికాంత్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులున్నారు.

## గ్రామ సభలను పారదర్శకంగా నిర్వహించాలి

ప్రజాపక్షం/ఇల్లందకుంట:ప్రభుత్వం ఇచ్చే నాలుగు సంక్షేమ పథకాల మంజూరు కోసం చేపట్టనున్న గ్రామ సభలను పకడ్బందీగా నిర్వహించాలని ఇల్లందకుంట మండల ఎంపిడివో పుల్లయ్య పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఎంపిడివో కార్యాలయంలో తహసీల్దార్‌తో కలిసి మండల స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పథకాల విధివిధానాలను గ్రామ సభలో వినిపించి అర్హులను మాత్రమే ఎంపిక చేయాలని సూచించారు. 23వ తేదీ వరకు 18 గ్రామ పంచాయతీల్లో గ్రామ సభలు నిర్వహించనున్నట్లు ఎంపిడివో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపివో రాజేశ్వర్‌రావు, వ్యవసాయ అధికారి సూర్యనారాయణ, డిటి పార్థసారథి, ఆర్ఐ నాగరాజు, ఆయా గ్రామాల పంచాయతీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులు నల్లబ్యాడ్జీలతో నిరసన

ప్రజాపక్షం/బాన్సువాడ :రంగారెడ్డి జిల్లా తక్కుగూడజెడ్‌పిహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో జిహెచ్ఎం రాములుపై దాడికి నిరసనగా ఉపాధ్యాయ సంఘాల పిలుపు మేరకు మధ్యాహ్నం విరామ సమయంలో నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఎస్‌జిటి సంఘం కామారెడ్డి జిల్లా అసోసియేట్ అధ్యక్షులు అయ్యాల సంతోష్ మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా తుక్కుగూడ ఉన్నతపాఠశాలలో జిహెచ్ఎం రాములుపై మూక దాడిచేయడమే కాకుండా వారి విధులకు ఆటంకం ఏర్పర్చడం విచారకరమన్నారు. కావున అలాంటి వారిపై చట్టపరమైన చర్య తీసుకోవాలని, ఇది హేయమైన చర్యగా భావించి ప్రభుత్వం వెంటనే స్పందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎల్‌ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయులు గోపి, ఉపాధ్యాయులు సాయిరాం, చైతన్య, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్ హయాంలో సింగరేణి స్థలాలకు పట్టాలు

### మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు ఫైర్

ప్రజాపక్షం/ నస్పూర్:సింగరేణి స్థలాల్లో ఇళ్లు నిర్మించుకున్న వారికి కాంగ్రెస్ ప్రభుత్వం పట్టాలు ఎప్పుడు ఇస్తుందని మంచిర్యాల మాజీ ఎంఎల్ఏ నడిపెల్లి దివాకర్ రావు ప్రశ్నించారు. సోమవారం మంచిర్యాల జిల్లా నస్పూర్ మున్సిపాలిటీ 7వ వార్డు ఆరుణక్కనగర్‌లో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, నడిపెల్లి ట్రస్ట్ చైర్మన్ నడిపెల్లి విజిత్ కుమార్, కార్యకర్తలతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2004, 2009లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పటికి శ్రీరాంపూర్ ప్రాంతంలోని సింగరేణి కార్మికులకు ఇళ్ల పట్టాలు ఇవ్వలేదని, బిఆర్ఎస్ హయాంలో దాదాపు 2800 మంది ప్రజలకు పట్టాలు మంజూరు చేశామని గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పట్టాల మంజూరు పై ఏమాత్రం చర్యలు తీసుకోలేదని విమర్శించారు. నస్పూర్ మున్సిపాలిటికి కెసిఆర్ హయాంలో రూ. 25 కోట్లు మంజూరు చేయగా, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఆ నిధులను రద్దు చేసిందని ఆరోపించారు. సింగరేణి కార్మికుల పిల్లలకు కారుణ్య నియామకాల ద్వారా ఉద్యోగాలను ఇచ్చిన ఘనత గత బిఆర్ఎస్ ప్రభుత్వానిదే అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు సుబ్బన్న, పవన్, తిరుపతి, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ ఇందిరమ్మ గృహ నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాపక్షం /సిర్పూర్ టి :సిర్పూర్ టి మండల కేంద్రంలోని ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో మోడల్ ఇందిరమ్మ గృహ నిర్మాణానికి ఎంఎల్‌సి పాల్వాయి హరీష్ బాబు, ఎంఎల్‌సి దండే విఠల్ సోమవారం భూమి పూజ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ పేద ప్రజలకు ఫ్యామిలీ డిజిటల్ కార్డ్స్ అందజేస్తామని, నియోజకవర్గానికి 3500 ఇండ్లు మంజూరు కావడం జరిగిందని, 70 గజాల భూమిలో 400 స్క్వేయర్ యాడ్‌లో ఇందిరమ్మ ఇల్లు నిర్మించడం జరుగుతుందన్నారు. రెండవ విడతలో భూమిలేని నిరుపేదలకు 120 గజాలలో ఇల్లు కట్టిస్తామన్నారు. జనవరి 26న రిపబ్లిక్ డే రోజున ఈ నాలుగు పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం ఇవ్వబోతున్నామని తెలియజేశారు. వ్యవసాయ భూమిలేని కూలీలకు సంవత్సరానికి 12000 రూపాయలు రెండు విడతల కాంగ్రెస్ ప్రభుత్వం అందజేస్తుందని, అదేవిధంగా వ్యవసాయానికి యోగ్యంగా ఉన్న భూములకు రైతుబంధు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ అధికారులు డి వేణుగోపాల్, తహసిల్దార్ శ్రీనివాస్, ఎంపిడిఒ సత్యనారాయణ, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సూపర్ వైజర్లు గనిలో బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలి

ప్రజాపక్షం/రామగిరి:రామగుండం3 ఏరియా, అడ్రియాల లాంగ్ వాల్ ప్రాజెక్ట్ లో విధులు నిర్వహిస్తున్న ఫ్రంట్ లైన్ సూపర్ వైజర్లతో పాటు, నూతనంగా విధుల్లో చేరిన 18 మంది జూనియర్ మైనింగ్ ఇంజినీర్ ట్రైనీ (జె.యం.ఈ.టి)లకు గత 12 రోజుల పాటు స్థానిక ఎం.వి.టి.సి. నందు నిర్వహించిన సోమవారం శిక్షణా తరగతుల ముగింపు కార్యక్రమానికి అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొప్పుల వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గనిలో ఫ్రంట్ లైన్ సూపర్ వైజర్ల పాత్ర కీలకమని, కావున వారి బాధ్యతలను తెలుసుకొని విధులు నిర్వహించాలన్నారు. గనిలో వివిధ పని ప్రదేశాలను నిర్ణీత సమయాలలో తనిఖీ చేసి ప్రమాద అవకాశాలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లాలన్నారు. సంస్థ నిర్దేశించిన లక్ష్యాలను సాధిస్తూ, ఉత్పత్తి వ్యయం తగ్గించడానికి సూపర్ వైజర్లు కృషి చేయాలని కోరారు. ఈ శిక్షణా తరగతులలో భాగంగా మైన్స్ చట్టాలను అనుసరించి తీసుకోవాల్సిన చర్యలు, గనులలో భద్రతా పరికరాల వినియోగం, భద్రతాపరంగా తీసుకోవాల్సిన జాగ్రత్తల పట్ల అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా సేఫ్టీ ఆఫీసర్ యం.రామ్మోహన్, ప్రాజెక్ట్ ఆఫీసర్ కొలిపాక నాగేశ్వరరావు, ఇంచార్జ్ మేనేజర్ , ఇన్స్ట్రక్టర్లు , పాల్గొన్నారు.